జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 17 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5



- ధూమపానానికి భానిసవుతున్న యువత
- అమలుకు నోచుకోని సిఓటిపి చట్టం
- పట్టించుకోని అధికారులు?
- అనారోగ్య పాలవుతున్న ప్రజలు

# పొగబారిన... నిషేధ చట్టం..!

సిగరెట్ల మోజులో యువత ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాల్లో సైతం పొగ తాగుతూ... పక్క వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ఇంత జరుగుతున్నా నిషేధిత చుట్టాలు సంబంధిత అధికారులు స్పందించడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై నిషేధం ఉన్నా ఎక్కడ అమలు కావడం లేదు. పొగాకు ఉత్పత్తుల్లో నికోటిన్ అనే విషతుల్యమైన పదార్థం ఉంటుంది. పొగ తాగే వారికి కాకుండా వారి పరిసరాల్లో ఉండి పొగ పీల్చిన వారి ఆరోగ్యంపై ఆ ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

● ఇల్లందు, ప్రజాజ్యోతి



2 లో..



## ఆళ్లపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

- అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం
- త్వరలో ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి డబల్ రోడ్డు
- పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

**ఆళ్ళపల్లి, ఆగస్టు16, ప్రజాజ్యోతి:** ఆళ్లపల్లి మండలంలోపలు పంచాయతీ గల గ్రామాలలో సిసి రోడ్ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఆళ్లపల్లి మండలంలో రాయపాడు గ్రామపంచాయతీ రామచంద్రు నిగుంపు. రాయపాడు గ్రామం లోను.ముత్తాపురం గ్రామం అనంతోగు గ్రామపంచాయతీ జిన్నెల గూడెం.తిర్లాపురం గ్రామాలు ఆళ్లపల్లి గ్రామపంచాయితీ మైలవరం గ్రామలలో 35 లక్షల అంచనా వ్యయం తో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.అనంతరం మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఎమ్మెల్యే పాయం

మిగతా 2 లో...

భద్రాచలం వద్ద

## పెరుగుతున్న గోదావరి



**భద్రాచలం, ఆగస్టు 16,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శనివారం సాయంత్రం 5.00 గంటల సమయానికి నీటిమట్టం 29.6 అడుగుల వద్ద నమోదైంది. మూడు రోజుల క్రితం 16 అడుగులు ఉన్నాయి గోదావరి నీటిమట్టం పైప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం కొనసాగు తుంది. రాత్రికి నీటిమట్టం 32 నుండి 33 అడుగుల

మిగతా 2 లో...



## ప్రజాస్వామ్యాన్ని... రక్షించడమే లక్ష్యం

- బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోంది
- గ్రామస్థాయి నుంచి ఓట్ల చోరీపై ప్రజలకు వివరిస్తాం... ఎమ్మెల్యే జారె
- నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే జారె నేతృత్వంలో ఓట్ల చోరీకి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

2 లో..

## ఆళ్లపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం




(మొదటి పేజీ తరువాయి...)

మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను గ్రామస్తులకు తెలిపారు. వైద్య సిబ్బందికి విషజ్వరాలు, వ్యాధులు సోకకుండా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఆళ్లపల్లినుండి అనిశెట్టిపల్లి వరకు డబల్ రోడ్డు మంజూరు అయిందని త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అన్నారు అదేవిధంగా మర్కోడు నుండి రేగళ్ల వరకు మధ్యగల రోడ్డు ఫారెస్ట్ అనుమతులు కోసం ప్రయత్నం చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం 192204 రూపాయల విలువగల 19 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను. వాటితో పాటుగా 2,45,000రూపాయల సీఎం రిలీఫ్. 549 మందికి కొత్త రేషన్ కార్డులు అందించారు మండల వ్యాప్తంగా 4164మందికి కొత్త రేషన్ కార్డులు లబ్ది పొందుతున్నారని తెలిపారు గ్రామస్తులు పలు సమస్యలపై దరఖాస్తు రూపంలో విన్నవించుకోగా అధికారులను ఆ యొక్క సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ , పిఆర్ డిఓ రావనాధం. పిఆర్ఏఈ వినీత్, ఎంఈఓ శాంతారావు, ఆళ్లపల్లి డాక్టర్ సంఘమిత్ర. టేకులపల్లి సిఐ సత్యనారాయణ. స్థానిక స్టేషన్ ఎస్ఐ సోమేశ్వర్. ఎక్స్ ఎంపీపీ పెండకట్ల పాపారావు ,మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య , నాయకులు వాసం శ్రీకాంత్. పడి పడి సమ్మయ్య ఉళ్ళోజు భరత్ కోనేటి వీరభద్ర చారి.రవి మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

(మొదటి పేజీ తరువాయి...)

వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే,రాబోయే మరికొద్ది గంటల్లో నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెవెన్యూ అధికారులు సూచించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు ఉధృతంగా పారుతుండగా, జలాశయాలు కూడా నీటితో నిండిపోతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో మరిన్నివర్షాలు కురిస్తే,భద్రాచలం వద్ద నీటిమట్టం వేగంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

## నూతన వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

- ఎఫ్ ఆర్ వో తేజస్విని



**పినపాక, ఆగష్టు 16(ప్రజాజ్యోతి ):** తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే అంతర్ రాష్ట్ర ముఠా పినపాక మండలానికి వచ్చినట్లుగా సమాచారం ఉందని,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని తెలియజేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ పినపాక ,మణుగూరు మండలాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గల ప్రజలు నూతన వ్యక్తులు కనిపిస్తే వెంటనే మీ సమీపంలో గల అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని అంతర్రాష్ట్ర ముఠా పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అనంతరం ఆమె పలు వలస ఆదివాసి గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పొగబారిన... నిషేధ చట్టం..!

**ఇల్లందు, ఆగస్ట్ 16, ప్రజాజ్యోతి:** సిగరెట్ల మోజులో యువత ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాల్లో సైతం పొగ తాగుతూ... పక్క వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారు. ఇంత జరుగుతున్నా నిషేధిత చట్టాలు సంబంధిత అధికారులు స్పందించడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై నిషేధం ఉన్నా ఎక్కడ అమలు కావడం లేదు. పొగాకు ఉత్పత్తుల్లో నికోటిన్ అనే విషతుల్యమైన పదార్థం ఉంటుం ది. పొగ తాగే వారికి కాకుండా వారి పరిసరాల్లో ఉండి పొగ పీల్చిన వారి ఆరోగ్యంపై ఆ ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం సిగరెట్ అండ్ అదర్ టోబాకో కు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం అన్ని అడ్డుకోవడానికి యాంటి టొబాకో సెల్ ఉన్నతస్థాయి కమిటీ పని చేయాల్సి ఉంది. కానీ జిల్లాలో ఈ కమిటీ ఎక్కడా కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో పొగతాగే వారిపై కేసులు నమోదు అయిన దాఖలాలు కనిపించడం లేదనే విమర్శలు లేకపోలేదు. సంబంధిత అధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాల్లో పొగతాగే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సిగరెట్, బిడీ, ఇతర టొబాకో ఉత్పత్తుల్లో ఉండే నికోటిన్ విషమాన్యమైన పదార్థాలు సేవించే వారి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. ధూమపానానికి ఒక అలవాటు ఒకసారి అలవాటు పడితే దానికి బానిసగా మారుతారు. ఈ ధూమపానం మనిషిని క్రమంగా చంపుతుంది. ఇంతటి అత్యంత ప్రమాదకరమైన ధూమపానాన్ని యువత అలవాటుగా మార్చుకోవడం ఆందోళనకు గురిచేస్తుంది. అంతేకాకుండా యువత సిగరెట్ లో గంజాయి సేవిస్తూ వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ధూమపానాన్ని యూత్ స్టార్స్ గా తీసుకుంటూ మత్తులో పడి మానలేకపోతున్నాం. ధూమపానం మాత్రం బహిరంగ ప్రదేశాల్లో సేవించడంతో ఆ పొగను పీల్చే వారి ఆరోగ్యాన్ని సైతం నాశనం చేస్తూ ఉండటం అత్యంత ఆందోళనకరంగా మారిందనే చెప్పొచ్చు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధ చట్టం కాగితాలకే పరిమితమైందనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని ప్రధాన ప్రాంతా ల కూడళ్లలో ఎక్కడ చూసిన కొందరు దర్జాగా సిగరెట్టు కాలుస్తూ కనిపిస్తుంటారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంపై నిషేధం ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదనే సమాచారం. జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్, బీడీ, చుట్ట వంటి వారితో పొగరాయుళ్లు రెచ్చిపోతున్న పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. హోటల్, రెస్టారెంట్ లు, ఇతర ప్రధాన కూడళ్లలో పొగ తాగడానికి అడ్డాలుగా మారాయనేది వాస్తవం. ఈ పొగ తాగే వారి ఆరోగ్యమే కాకుండా పక్కవారి ఆరోగ్యానికి పొగ పెడుతున్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులకు 32 – 40 శాతం ధూమపానంతో పాటు ఇతర పొగాకు ఉత్పత్తులను సేవించడం దారుణమని కారణమని వైద్యులు అన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం చట్టప్రకారం నిషేధమని చెప్పుకోవడం మినహా ఆ చట్టం అమలు కావడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడబడితే అక్కడ బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా ఎంతో ఇబ్బందులు సృష్టిస్తున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తూ వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు బలి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే లక్ష్యం

- బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోంది
- గ్రామస్థాయి నుంచి ఓట్ల చోరీపై ప్రజలకు వివరిస్తాం - ఎమ్మెల్యే జారె
- నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే జారే నేతృత్వంలో ఓట్ల చోరీకి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన.



**అశ్వారావుపేట, ఆగస్టు 16, ప్రజాజ్యోతి:** ప్రజల ఓటు హక్కును, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే లక్ష్యంగా తామ నాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీకి పాడుతుందని ఆరోపిస్తూ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు ప్రధాన రహదారిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ బీజేపీ నియంతృత్వం ఇక పనిచేయదని , ఇది ప్రజల ఓటు హక్కును కాపాడడానికి జరుగుతున్న పోరాటమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ జాతీయ నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని ముక్కలు చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రను కచ్చితంగా బయటపెడుతుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విధానం ప్రజలకు కూడా అర్థమవుతుందన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గ్రామస్థాయి నుండి నిరసనలు చేపట్టి ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల మాజీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, మాజీ ఎంపీటీసీ వేములభారతి, రేమల్ల కేదార్నాథ్, దండాబత్తుల నరేష్, నంద్రు రమేష్, మిండ హరిబాబు, అల్లాడి వెంకట రామారావు, నక్క సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్ పేయి వర్ధంతి కార్యక్రమం




**చర్ల, ఆగష్టు 16(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం భారత రత్న అవార్డు గ్రహీత, గౌరవనీయులు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయి వర్ధంతి మండల సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 70 వ బూత్ గణేశ్ నగర్ లో జరిగాయి.తొలుత చర్ల మండల బిజెపి నాయకులు వాజ్ పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనం గా నివాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అటల్ బీహారి వాజ్ పేయి మంచి వక్త,మంచి కవి , భావుకుడు,మేధో సంపన్నుడు అని,రాజనీతిలో అపర చాణక్యుడని ప్రధానిగా దేశానికి సమర్థమంతమైన నాయకత్వం అందించిన ధీశాలి అని, అవసరం అయితే ప్రతిపక్షంలో కూర్చుంటాం కానీ అధికారం కోసం దిగజారం అని ఒక్క ఓటుతేడా తో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కోరిన ఆదర్శ నాయకుడని పార్టీ లకు అతీతంగా నేటి రాజకీయ నాయకులు వాజ్ పేయిని ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు.ప్రపంచ దేశాల ఆంక్షల బెదిరింపులు లెక్క చేయకుండా ప్రోక్రాన్ లో అణుపరీక్షలు నిర్వహించిన ధైర్య వంతుడు అని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ్ జాతీయ రహదారుల రూపకర్త అని గ్రామాలను ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశం లోని అన్ని గ్రామాలను రహదారులు నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ ,సీనియర్ నాయకులు సాధం లోకనాధం,ముత్తారం రతయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, పగడాల శ్రీధర రావు , మాజీ ప్రధాన కార్యదర్శులు పుగాకు పూర్ణ చందు,అలెం సమ్మయ్య,,చిడెం గోపి,ఓబీసి జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు కుమార్,ఓబీసీ మండల అధ్యక్షుడు కొండేటి చంద్రశేఖర్,చక్రధర్ పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన ఎమ్మెల్యే





**ఇల్లందు, ఆగస్టు 16, ప్రజాజ్యోతి:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగులు, వంకలు, పొంగి పొర్లుతుండడంతో ఇల్లందు పట్టణం లోని 1,2,3,5, 20వ, వార్డులలో శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించారు. వరద ఉధృతికి గురైన ప్రాంతాలను పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తు పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం 20 వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. చెరువు మత్తడిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, దొడ్డ డానియల్, జాఫర్, సదానందం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఆగస్టు16, ప్రజాజ్యోతి:** నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూను కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో కలిసి కోరారు. ఇల్లందు పరిసర ప్రాంతాల్లో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మట్టిని సింగరేణి అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పూసపల్లి జేకే ఓసి పనులను వెంటనే మొదలుపెట్టాలన్నారు. సింగరేణి భూములలో నివాసం ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుక



**చర్ల, ఆగష్టు 16(ప్రజా జ్యోతి ):** శ్రీకృష్ణ జన్మాష్టమి భారతదేశంలో జరిగే అన్ని పండుగలో ఒకటి ఇది శ్రావణమాసంలో ఎనిమిదో రోజు అష్టమి రోజు వస్తుంది. ఈరోజును భక్తులు అంతా అత్యంత భక్తిశ్రద్ధలతో కృషాష్టమిని జరుపుకుంటారు. ఆ శ్రీమహావిష్ణువు ఎనిమిదో అవతారంలో అష్టమిరోజున శ్రీకృష్ణుడిగా జన్మిస్తాడు . చర్ల మండలంలో శనివారం శ్రీకృష్ణాష్ట మి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి. మండలంలో ఉన్న దేవాలయాల్లో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ కృష్ణాష్టమి రోజు అత్యంత వైభవంగా నిర్వహించే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది .ఈ ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చర్ల మండలంలోని గొల్ల కట్ట ,గుంపెనగుడెం, అంజనాపురం, తేగడ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లలు పెద్దలు అందరు ఉత్సాహంగ పాల్గొని ఉట్టి కోట్టే కార్యక్రమాన్ని తిలకించారు. గొల్లకట్ట వద్ద నిర్వహించిన ఉట్టి కొట్టు కార్యక్రమానికి హాజరై శ్రీ కృష్ణ భగవానుని రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు దర్శించుకున్నారు .ఈ కార్యక్రమంలో సోయం రాజారావు, పోలిన లంకరాజు, కోటేరు శ్రీనివాస రెడ్డి, సుందరి సురేష్, అయ్యప హోటల్ సత్యనారాయణ తెల్లమేకల శ్రీను, యాలం రమేష్, మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- **ఎంబీసీ బాయ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**

**భద్రాచలం టౌన్, ఆగష్టు 16(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఎంబీసీ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్.ఐ పండగా తిరుపతిరావు యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు జెట్టి రామకృష్ణ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 350 మంది అన్న మహా ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ యాదవ సంఘం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షానికి కౌలు రైతుకి నష్టం

- **అధిక వర్షాలకు పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు .**







**టేకులపల్లి,ఆగష్టు16,ప్రజాజ్యోతి:** మండలంలో శుక్రవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులు నిండుకొని అలుగునపడ్డాయి. మండలంలోని పెద్దవాగు, రాళ్లవాగు,ముర్రేడు వాగు, తెల్లవాగు, తదితర వాగులు పొంగిపొర్లుతున్నాయి. గోలియా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బి. కాలనీ కు చెందిన గుగులోత్ శ్రీను అనే కౌలు రైతుకు చెందిన ఒక ఎకరం 20 గుంటల పత్తి చేను అకాల వర్షానికి కొట్టుకుపోయింది.భారీ వర్షాలకు పంట చేను కొట్టుకుపోవడంతో వారు తీవ్రమైన ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చొరవ చూపాలని ప్రజాప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యేని వారు కోరారు. టేకులపల్లి – తావుర్య తండా గ్రామాల మధ్య, పాత తండా –రాంపురం గ్రామాల మధ్య , తూర్పు గూడెం – స్టేషన్ బేతంపూడి గ్రామాల మధ్య వాగుల ఉధృతితో రాకపోకలు నిలిచాయి. రాత్రంతా కుండపోతగా వర్షం కురవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. పరికల వాగు చెరువు, తెల్లవాగు చెరువు, సా యమ్మ చెరువు, బేతంపూడి ప్రాజెక్ట్, మంచినీళ్ళ చెరువు నిండుకున్నాయి. మంచినీళ్ళ చెరువు వద్ద అలుగు ప్రవాహంతో చెరువులోని చేపలు పోతుంటే బేతంపూడి గ్రామస్తులు అలుగు వద్ద వలలతో చేపలు పడుతున్నారు. ఈ ఏడాదిలో కురిసిన వర్షాలలో ఇదే అతిపెద్ద వర్షం అని రైతులు అంటున్నారు. భారీ వర్షం వలన తీసిన రోజు నారు చాలా మంది కొట్టడం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కుటుంబ కలహాలతో పురుగుమందు తాగిన మహిళ మృతి

**పినపాక,ఆగష్టు 16(ప్రజాజ్యోతి ):** కుటుంబ కలహాలతో క్షనికావేశంలో పురుగుమందు తాగిన మల్లారం గ్రామానికి చెందిన సమక్క అనే వివాహిత శనివారం చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 14 వ తారీకున సమ్మక్క పురుగుల మందు తాగగా చికిత్స పొందుతు భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి లో మృతి చెందిదన్నారు. మృతురాలి భర్త 5 సంవత్సరాల క్రితం చనిపోగా, 3 పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వినాయక మండప కమిటీలకు పోలీసుల దిశానిర్దేశాలు



**కొత్తగూడెం (క్రైం), ఆగష్టు 16, ప్రజాజ్యోతి :** వినాయక చవితి పండగను శాంతి భద్రతల నడుమ, భక్తి శ్రద్ధలతో జరుపుకునేలా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం డివిజన్ డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు శనివారం కొత్తగూడెం 1వ టౌన్ పోలీస్ స్టేషన్ లో మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మండపాలు రోడ్లను ఆక్రమించకుండా ఏర్పాటు చేయాలని, పూజా కార్యక్రమాల సమయంలో మాత్రమే సౌండ్ సిస్టమ్ వినియోగించాలని, డీజే సౌండ్, మద్యం సేవించడం, అల్లర్లు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వినాయకుడి ఊరేగింపుల్లో ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. మండపాల వద్ద ఎప్పుడూ బాధ్యతగల వ్యక్తి ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిమర్జనం తేదీని ముందుగానే పోలీసులకు తెలియజేయాలని, దానికి అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నిమర్జనం రోజున పటాకులు వాడకూడదని, వాటి వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఏవైనా గొడవలు జరిగే అవకాశముంటే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని, నిర్వాహకులే వివాదాలు తలెత్తకుండా కృషి చేయాలని డీఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 1వ టౌన్ సీఐ కరుణాకర్, 3వ టౌన్ సీఐ శివప్రసాద్, చుంచుపల్లి సీఐ ఆర్.వి. వెంకటేశ్వర్లు, ఎస్ ఐలు రమణారెడ్డి, రవి, రాకేష్, విజయ, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం

- **తల్లి,బిడ్డ క్షేమం.**



**బూర్గంపహాడ్,(ప్రజా జ్యోతి) :** 108 అంబులెన్స్ లో గర్భిణీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన శనివారం బూర్గంపహాడ్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. బూర్గంపహాడ్ మండలం రామాపురం కెసిఆర్ కాలనీకి చెందిన సిహెచ్. స్వప్న కి పురిటి నొప్పులు రావడంతో మొరంపల్లి బంజర పిహెచ్సికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించిన తరుణంలో నొప్పులు తీవ్రమయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిగా అంబులెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి తీసుకెళ్తున్న క్రమంలో నొప్పులు అధికం కావడంతో పైలట్ విజయ్ భాస్కర్ వాహనాన్ని మార్గం మధ్యలో నిలిపి ఈఎంటీ సుభద్ర చాకచక్యంగా వ్యవహరించి మూడో కాన్పులో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అయిన వెంటనే తల్లి బిడ్డలను క్షేమంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తల్లి,బిడ్డను పరీక్షించి క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన పైలెట్ విజయ్ భాస్కర్,ఈఎంటి సుభద్రను వైద్యులు అభినందించారు.

## వీరాపురంలో వైద్య శిబిరం



**చర్ల, ఆగస్టు 16(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం సత్యనారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వీరాపురం గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఇద్దరు జ్వరంతో బాధపడుతూవుండగా వారికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది పరీక్షల్లో వారికి మలేరియా లేదు అని రావటంతో వారికి మాములు జ్వరం అని గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో సాధారణ వ్యాధులకు కూడా మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలను పరీక్షించి ప్రతి నెల పరీక్షలు కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సురక్షితమైన సుఖప్రసవం కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తప్పకుండా రావలెను అని చెప్పడం జరిగింది. అలాగే ఈ నెల ఈ డి డి కి ఉన్న మడివి లక్ష్మీ ని వైద్యాధికారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రసవం కొరకు రావాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది 108 వాహనం ద్వారా పంపించడం జరిగింది.అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని నిల్వ ఉన్న నీళ్లలో టేమోపాస్ ద్రావణాన్ని చల్లాలని ఆశా కార్యకర్తకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య నాయన మెడికల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ,తిరుపతమ్మ ఎమ్ పి హెచ్ యస్,పార్వతి ఎమ్ యల్ హెచ్ సమ్మ క్క, శ్రీలక్ష్మి ఎమ్ పి హెచ్ ఏ లువేణు హెల్త్ అసిస్టెంట్ ,ఆశా కార్యకర్త గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోల్లోజు అయోధ్య చారి మరణం పార్టీకి తీరనిలోటు

- సంతాపం తెలిపిన మండల సిపిఐ పార్టీ నాయకులు .



**టేకులపల్లి,ఆగష్టు16,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సభ్యుడు ఎజ్జు భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారికి సంతాప సభ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ నాయకులు గూగులోత్ రామచందర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించాలి.ఆయన మరణం పార్టీకి తీరని లోటు ఆయన ఎక్కడ ఉన్న ఆత్మ శాంతి చేకూరాలని ఆయన ఆశయ సాధన కోసం ఐక్యమత్యంతో పార్టీని ముందుకు నడిపించాలని తెలిపారు.17వ తేది ఆదివారం మణుగూరు కిన్నెర కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు సంతాప సభ ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు, భాస్కర్, గుగులోతు శ్రీను ,బానోతు వీరన్న, తేజావత్ మధు, ఇస్లావత్ రవీందర్ ,సతీష్, గుగులోతు సోనీ పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**పినపాక, ఆగష్టు 16(ప్రజాజ్యోతి ):** పినపాక మండలం ఈ బయ్యారం యాదవ కాలనీలో గల సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు ,శ్రీకృష్ణుడి డోలారోహణ వేడుకలు భజన సంకీర్తన మధ్య జరుపుకున్నారు. ఆలయ అర్చకులు, అంబడిపూడి ప్రసాద్ శర్మ, వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉపాధ్యాయుల బదిలీ ఆపాలి



**చర్ల, ఆగష్టు 16(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని తిప్పాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల బట్టిగూడెం ఏం పీ పీ ఎస్ స్కూల్ లో పని చేస్తున్న టీచర్స్ నీ డిప్యూటేషన్ కింద వేరే స్కూల్ లో పంపించడానికి అధికారులు చూస్తున్నారు అని గ్రామస్తులు అన్నారు . వారు మాట్లాడుతూ ఈ ఆదివాసి గ్రామంలో ఇంతకు ముందు ఏ టీచర్ లేక విద్యార్థులకు సరైన విద్య అందలేదని ఇప్పుడు ఈ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న టీచర్స్ వలన ఈ ఆదివాసి బిడ్డలకు ఇప్పుడిప్పుడే విద్యా ఫలాలు అందుతున్నాయి అని అన్నారు . ఈ సమయంలో టీచర్స్ డిప్యుటేషన్ పేరుతో వేరే స్కూల్ కి పంపడం వలన ఈ ఆదివాసి పిల్లలు పరిస్థితి ఏమిటి అని గ్రామస్తులు ప్రశ్నించారు. 25 మంది పిల్లలు ఉండే స్కూల్ లో ఇద్దరు టీచర్స్ నిబంధన ఉన్న ఈ నిబంధనకు విరుద్ధంగా డిప్యుటేషన్ పై పంపించడం ని గ్రామస్థులు తీవ్రంగా ఖండించారు .ఒకవేళ ఈ డిప్యుటేషన్ విరమించకుంటే స్కూల్ కి తాళం వేసి ఉద్యమం చేపడతాం అని గ్రామస్తులు హెచ్చరించారు .ఈ కార్యక్రమం లో కారం కన్నారావు (మాజీ సర్పంచ్ ), మీడియం స్వామి, కారం రామ రావు, మీడియం లక్ష్మయ్య, గట్టుపల్లి ఎర్ర య్య, పర్సిక బాబు రావు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- హాజరైన నాగ సీతారాములు
- గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్.



**పాల్వంచ (రూరల ),ఆగష్టు 16,ప్రజా జ్యోతి:** పాండురంగాపురం యూత్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా కృష్ణుడి విగ్రహ ప్రతిమకు పూజలు చేశారు, మహిళలు యువకులు ఉత్సాహంగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర యువజన సెక్రటరీ వల్లపు యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల సాంబయ్య,మారుతి శ్రీనివాస్,ఆమడగాని జయ ప్రకాష్,బొబ్బల వెంకటే ,అనుదిప్ యాదవ్ ఆర్గనైజర్, జల్లారాపు చందు,చంటి యాదవ మండల ప్రెసిడెంట్ మార్గం అంకయ్య యాదవ్,మండల యూత్ అధ్యక్షులు ఇట్టేబోయిన రాజశేఖర్, గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, ఎర్రగడ్డ ప్రభాకర్,పసల రాంబాబు,మారుతి నవీన్,పెరుగు ప్రశాంత్,పోతురాజు పవన్,చీమల కుమారస్వామి,రవీందర్,శ్రీకాంత్, వెంకటేశ్వర్లు,భరత్ రాజ్ ,ఎర్రగడ్డ కృష్ణం రాజు,సోమబోయిన రమేష్, గుండాల నాగ రాజు,దాసరి రమేష్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా నాయకులు,సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్,గుండాల వెంకట నారాయణ,మార్గం పవన్ కుమార్, పెరుగు యస్వంత్,చల్లా లింగయ్య,ముంతా బుచ్చయ్య, దర్గయ్య,సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## గణేష్ నవరాత్రులకు అనుమతి తప్పనిసరి


- ▶ స్థానిక పోలిస్ సిఐ.సత్యనారాయణ
- ▶ ఎస్ఐ సోమేశ్వర్.




**ఆళ్ళపల్లి ఆగస్టు16 ప్రజా జ్యోతి:** శనివారం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో గణేష్ నవరాత్రులు జరుపుకునే మండపాల ఏర్పాటు చేసుకునేటువంటి భక్తులు పోలీస్ వారికీ దరఖాస్తు చేసుకోవాలని, మండపాల ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ అనుమతి తీసుకోవాలని, డీజేలకు అనుమతి లేదని, కావున గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికీ సహకరించి,భక్తి శ్రద్దలతో, గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని టేకులపల్లి సి ఐ బత్తుల సత్యనారాయణ తెలియజేసినారు, శనివారం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో గణేష్ నవరాత్రుల సన్నాహక సమావేశం నిర్వహించిన్నారు. ఈ సమావేశంలో టేకులపల్లి. సీఐ బత్తుల సత్యనారాయణ, స్థానిక ఎస్ ఐ ముత్తినేని సోమేశ్వర్, కానిస్టేబుల్ యండ్రాతి శ్రీనివాస రావు. స్థానిక పెద్దలు, గ్రామస్తులు, మండపాల నిర్వాహకులు వజ్రం, గౌరీశెట్టి శ్రీనివాస్ రావు, అబ్బు నాగేశ్వర్ రావు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, గుండెబోయిన రామకృష్ణ, తులం నాగరాజు, సురేష్, యోగి, శ్రవణ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు.









**టేకులపల్లి, ఆగష్టు 16, ప్రజాజ్యోతి:** మండలంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం జరిపారు.వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు,గోపిక వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది.పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## సమస్త సృష్టికి మూలం శ్రీకృష్ణతత్వం

- ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- చిన్నారులను కన్నయ్య, గోపికలుగా తీర్చిదిద్దుకున్న తల్లిదండ్రులు.









**అశ్వారావుపేట, ఆగస్టు 16, ప్రజాజ్యోతి:** సమస్త సృష్టికి మూలమైన శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర దినమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ,ఉత్సాహంగా జరుపుకున్నారు. అబ్బాయిలను చిన్ని కృష్ణుడి వేషధారణలో అమ్మాయిలను గోపికల వేషంలో అలంకరించుకొని తల్లిదండ్రులు మురిసిపోయారు చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు అందరూ ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు.

# జానకిపురం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 16, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం జానకిపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాన్ని మంగళతోరణాలతో అలంకరించగా, మేళతాళాల నడుమ స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.గ్రామంలోని యాదవ సోదరులు గోపూజ, గోత్రనామ పూజలు చేసి భక్తి పూర్వకంగా పాల్గొన్నారు. కళాకారులు మేళతాళాలతో, సంప్రదాయ నృత్యాలతో స్వామివారిని ఊరేగించి గ్రామసేవ చేశారు. సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అనంతరం ఆటపాటలతో ఉట్టి కొట్టు ఉత్సవం ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పీ అబ్దుల్ రెహమాన్, అన్నపురెడ్డిపల్లి ఎస్ఐ చంద్రశేఖర్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్, యాదవ పెద్దలు నాగ సీతారాములు, యాకయ్య, కట్ట శివ, కర్రి మల్లయ్య, మణికల సోమయ్య, ప్రసాద్, సత్యం, రాంబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, శంకర్, శివ పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పోలీసు అనుమతి తప్పనిసరి




**టేకులపల్లి, ఆగష్టు16,ప్రజాజ్యోతి :** గణేష్ నవరాత్రులకు అంతా సిద్ధం చేసుకుంటున్న వేళా గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ అన్నారు.శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో పీస్ లో నిర్వహితులతో మీటింగ్ ఏర్పాటు చేశారు. గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను టేకులపల్లి పోలీస్ వారు గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు పలు సూచనలు చేస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న పోలీస్ స్టేషన్ లో అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. పోలీస్ పర్మిషన్తో పాటు గ్రామపంచాయతీ మైక్ పెర్మిషన్ తీసుకోవాలన్నారు. అధికంగా డీజే, సౌండ్ బాక్సు‌లు వాడి ప్రజలకు ఇబ్బంది కల్గించకుండా ఉండాలని సూచించారు. ఎస్ఐ ఎ.రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**పినపాక, ఆగష్టు 16(ప్రజా జ్యోతి):** పినపాక మండల పరిధిలో గల ఐలాపురం(ఎల్చిరెడ్డిపల్లి) బాలికల గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయురాలు వీర కుమారి ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే వేడుక నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి73వ జయంతి




**చర్ల, ఆగష్టు 16 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం బి ఎస్ రామయ్య భవన్ లో సిపిఎం జాతీయ నాయకులు, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి 73వ జయంతి సభ మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది, ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల ఇన్చార్జి రేపాకుల శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల దొరల పాలన పోవాలని,మన దేశాన్ని మనమే పరిపాలించాలని,దేశ సంపద ప్రజలందరికీ అందాలని జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది అమరులయ్యారని అన్నారు, కానీ నేడు నల్ల దొరల పాలన లో దేశ సంపద దోచుకుంటున్నారని, ఈ దోపిడీ పాలన వల్ల పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని అన్నారు, సీతారాం ఏచూరి సంపన్న కుటుంబంలో జన్మించినా, జీవితాంతం పేద ప్రజల కోసం, దోపిడీ లేని సమాజం కోసం కృషి చేశారన్నారు, ప్రపంచంలోనే అత్యంత మేధావిగా, రాజకీయ కోవిదుడుగా ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడన్నారు, కార్పోరేట్, మతతత్వ ప్రభుత్వం నేడు దేశంలో పాలన సాగిస్తోందని ,ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు, బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని , రాష్ట్రాల హక్కులను హరిస్తోందని అన్నారు, ఈ విధానాలకు వ్యతిరేకంగా సీతారాం ఏచూరి దేశంలో ఉన్న బిజెపియేతర పక్షాలను మేధావులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు.ఈ ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయడమమే నేడు ప్రజలముందున్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,మండల కమిటీ సభ్యులు పి.సమ్మక్క,బందెల చంటి,పామర్ బాలాజీ, నవీన్,వరదల వరలక్ష్మి,షారోని, శ్యామల కాంతయ్య,మల్లారపు నర్సింహారావు,ఇరప నాగమ్మ,మడప ఇందు,సోడి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ అవార్డులతో భద్రాచలం ఎస్ఎం అల్లం

**భద్రాచలం , ఆగస్టు 16, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఆర్టీసీ డిపో స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు వరుసగా మూడోసారి బెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డు అందుకోవడం విశేషం. ఖమ్మం రీజినల్ ఆఫీస్‌లో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో, రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా ఆయనకు ఈ అవార్డు ప్రదానం జరిగింది.2023 ఏప్రిల్‌లో కంట్రోలర్ పదవినుంచి స్టేషన్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందిన నాగేశ్వరరావు, పదోన్నతి తర్వాత భద్రాచలం బస్టాండ్ అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. దాతల సహకారంతో వాటర్ కూలర్, సీసీ కెమెరాలు, ప్లాట్ ఫారం లపై సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయించి, ప్రయాణికులకు మరింత సౌకర్యాలను కల్పించారు. అదే విధంగా ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించడం, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయడం అధికారులు గుర్తించి వరుసగా మూడు సంవత్సరాలు అవార్డులతో సత్కరించారు.2023లో రీజనల్ బెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డు, 2024లో రీజినల్ బస్ స్టేషన్ మేనేజర్ అవార్డు,2025లో బెస్ట్ స్టేషన్ మేనేజర్ అవార్డు ఇలా మూడు సంవత్సరాలు వరుసగా అవార్డులు అందుకోవడం ద్వారా ఆయన హ్యాట్రిక్ సాధించారు. వృత్తిరీత్యా క్రమశిక్షణతో పని చేసే అల్లం నాగేశ్వరరావు, ప్రవృత్తి రీత్యా ఒక మంచి కళాకారుడు కూడా. భద్రాచలంలో భద్రాద్రి కళాభారతి సంస్థను స్థాపించి గత 24 సంవత్సరాలుగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొని ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం



**భద్రాచలం, ఆగస్టు 16 ,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో, తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం & సమితి యూనిట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. పెరుమాళ్ల అజయ్ కుమార్ ను అధ్యక్షుడిగా, కె. సందీప్ ను కార్యదర్శిగా ఎన్నుకోగా, మడివిరత్తమ్మ అసోసియేట్ అధ్యక్షురాలిగా, కే. లక్ష్మయ్య ఉపాధ్యక్షుడిగా, ఎన్. మోహన్ రావు సహాయ కార్యదర్శిగా, జి. సుబాకర్ కోశాధికారిగా, కే. యూసుఫ్ కో–ఆప్షన్ సభ్యునిగా ఎంపికయ్యారు. అదేవిధంగా మహిళా విభాగంలో బి. అనితను అధ్యక్షురాలిగా, ఎస్. స్వాతిని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**భద్రాచలం , ఆగస్టు 16, ప్రజాజ్యోతి :** పట్టణంలోని అశోక్ నగర్ డీవీకే భవనంలో శనివారం అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) ప్రధమ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈనెల 25, 26 తేదీల్లో మహబూబాబాద్ లో జరిగే మహాసభలకు దేశవ్యాప్తంగా రైతు నాయకులు, మేధావులు హాజరవనున్నారని డివిజన్ నాయకుడు దాసరి సాయన్న తెలిపారు.25వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రైతు మహా ప్రదర్శన, బహిరంగ సభ జరుగనుందని, అందులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర, రుణమాఫీ, నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు అందించాలని డిమాండ్ చేస్తూ, నకిలీ విత్తనాలు, పురుగుమందులు అధిక ధరలకు అమ్ముతున్న షాపులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు.